క్లుప్తంగా

శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ


శ్రీవారికి సమర్పించేందుకు పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న అర్చకులు

కొమ్మాది : రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వారాంతపు పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించేందుకు శేషవస్త్రం, అభిషేక సామగ్రి ప్రదక్షిణగా మంగళవాయిద్యాల నడుమ తీసుకెళ్లి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

దుర్గాలమ్మకు ప్రత్యేక పూజలు


పూజలందుకున్న చంద్రంపాలెం దుర్గాలమ్మ వారు

మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పట్నాల ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ ఆధ్వర్యంలో ఉదయం కుంకుమార్చన, పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలకు పరిసర ప్రాంతాల భక్తులు విశేషంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గానగర్‌కి చెందిన రామరాజు, సునీత దంపతులు సహాయ సహకారాలతో భక్తులకు పులిహోర, ఇతర ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పిళ్లా సూరిబాబు, పీవీజీ అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్లా శ్రీనివాసరావు, పోతిన పైడిరాజు, పాట్నూరు హరికృష్ణ, దుక్క వరం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుదర్శన హోమం


సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

భీమునిపట్నం: భీమిలి కృష్ణాకాలనీ కొండపైనున్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆరు గంటల నుంచి సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధన, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుగ్గిళ్ల వెంకట పార్వతీశం (సాయి), సుజాత దంపతుల సహకారంతో సుదర్శన హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తునివలసలో ఫ్లాగ్‌మార్చ్

పద్మనాభం : ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎస్.వెంకటరావు సూచించారు. మండలంలోని తునివలసలో శుక్రవారం రిజర్వ్ పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి నిర్భయంగా ఓటు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శైలజ, సీఐ సీహెచ్ శ్రీధర్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం నేడు

తగరపువలస: విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తాతా థియేటర్ వెనుక లక్ష్మి విజయ ఆస్పత్రి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు నిర్వహించే శిబిరంలో పాల్గొనాలనుకునే వారు 81213 71312, 76610 20762లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

వైఎస్సార్ సీపీతోనే మహిళలకు గౌరవం

- విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ప్రచారం


తాళ్లవలసలో ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


తాళ్లవలస సర్వీస్‌రోడ్డులో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి. చిత్రంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, నాయకులు

తగరపువలస : రాష్ట్రంలో మహిళలను గౌరవించే ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీయేనని, మంచి జరిగితేనే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనతోపాటు భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావును గెలిపించాలని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి కోరారు. శుక్రవారం సాయంత్రం భీమిలి మండలం తాళ్లవలసలో ఆమె ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే విశాఖ పరిపాలన రాజధాని అవుతుందన్నారు. అప్పుడు భీమిలికి అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ ప్రాంతంలో 150 వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రతీ గ్రామంలో 10 నుంచి 15 సార్లు పర్యటించానన్నారు. గతంలో గెలిచిన టీడీపీ మంత్రి ఒక్కసారి కూడా గ్రామాల్లో తిరగలేదన్నారు. పొరపాటున చంద్రబాబు గెలిస్తే రాజధానిని అమరావతి తీసుకుపోతాడన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ భీమిలిని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. మళ్లీ ఆయనతోపాటు ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించాలని కోరారు. మండల యూత్ అధ్యక్షుడు చిల్ల హరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, సర్పంచ్ బోని జగ్గమ్మ, సన్నిబాబు, వ్యవసాయ శాఖ సలహా మండలి జిల్లా చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, జిల్లా కార్యదర్శి మద్దిల వెంకటరమణ, మండల సచివాలయాల అధ్యక్షుడు సరగడ రఘునాథరెడ్డి, అక్కరమాని అప్పలనాయుడు, దంతులూరి వేణు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమ్మిడి శ్రీనివాసరావు, తుపాకుల అప్పలరాజు, బమ్మిడి అప్పన్న, కొయ్య రామకృష్ణారెడ్డి, కొల్లి కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇంటింటికీ ప్రచారం


జీవీఎంసీ 3వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


మొగదారమ్మ కాలనీలో దివ్యాంగుడిని ఓటు అడుగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భీమునిపట్నం: జీవీఎంసీ 3వ వార్డులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. తొలుత గ్రామదేవత నూకాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి మత్స్యకారులు నివసించే బోయి వీధిలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసినంత మేలు గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఆయన వల్ల సాయం పొందనివారంటూ లేరన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఆయన్ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తద్వారా ఈ ప్రాంతం మరింత గొప్పగా అభివృద్ధి చెందుతుందన్నారు. నాయకులు కదిరి ఎల్లాజీ, జి.మధునాయుడు, బాకి రమణారెడ్డి, ఎ.సూర్యప్రకాశ్, కోండ్రు రామసూరప్పడు, ఆర్.ప్రభాకర్‌నాయుడు, ముక్కి కృష్ణ పాల్గొన్నారు.

మధురవాడ: మధురవాడలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆర్‌టీసీ కాలనీ, మొగదారమ్మ కాలనీల్లో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, జేసీ కన్వీనర్ కుడితి రామారావు తదితరులు శుక్రవారం ఉత్సాహంగా ప్రచారం చేశారు. కాలనీల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై వివరించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలపరచిన అభ్యర్థులు ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఎస్.నాగభూషణరావు, అల్లాడ వెంకటరావు, నాయకులు పిళ్లా సూరిబాబు, చేకూరి రజని, పీవీజీ అప్పారావు, పసుపులేటి గోపి, జగ్గుపల్లి నరేష్, ఎస్ఎస్ నారాయణరావు, తిరుపతి రాజు, ఆదిత్య వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శాలివాహనునికి నివాళి


శాలివాహన చక్రవర్తికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

తగరపువలస : శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు శుక్రవారం జీవీఎంసీ ఒకటో వార్డు కుమ్మరవీధి రామాలయంలో నిర్వహించారు. శాలివాహన యువజన సేవా సంఘం ప్రతినిధులు ఆయన గురించి సంఘ సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అరటికోట్ల వెంకటేష్, కోశాధికారి తాటిపూడి శ్రీనివాసరావు, కొప్పాక రామకృష్ణ, పెనుగుర్తి వెంకట సన్యాసిరావు, తాటిపూడి నర్సిబాబు, అప్పారావు, అరటికోట్ల రాంబాబు, శ్రీను, సన్యాసిరావు, కొప్పాక నారాయణరావు, పొట్నూరు పోలిరాజు, ఉశెట్టి రమణ, బుడుమూరి సతీష్, జామి అప్పన్న, శ్రీకాకుళం రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు రూ.33 వేల జరిమానా

పీఎం పాలెం: స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన మందుబాబులకు న్యాయస్థానం రూ.33,500 జరిమానా విధించింది. స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం... మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిని డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికీ రూ.2వేలు నుంచి రూ.3వేలు వరకూ మొత్తం రూ.33,500 జరిమానా నాయమూర్తి విధించారని ఎస్ఐ తెలిపారు.

నేడు అనంతుని తెప్పోత్సవం


తెప్పోత్సవానికి సిద్ధమైన అనంతుని పుష్కరిణి

పద్మనాభం : పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి ఆలయంలో జరుగుతున్న అనంతుని కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి తెప్పోత్సవం నిర్వహిస్తారు. ఇందుకు ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. పుష్కరిణి చుట్టూ విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. తెప్పోత్సవానికి అవసరమయ్యే హంస వాహనాన్ని సిద్ధం చేశారు. ఉదయం విశేష హోమం, గ్రామ బలిహరణం, మంగళా శాసనం నిర్వహిస్తారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహిస్తారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత అనంతుని ఉత్సవ విగ్రహాలను హంస వాహనంపై వుంచి తెప్పోత్సవం నిర్వహిస్తారు.

అవగాహనతో క్షయ నివారణ


మ్యాన్ విత్ గోల్డెన్ హార్ట్ పుస్తకం విడుదల చేస్తున్న డాక్టర్ సత్యశ్రీ

తగరపువలస : సంగివలస అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సున్నం సత్యశ్రీ,, మెడికవర్ రెస్పిరేటరీ విభాగాధిపతి ప్రేమ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ క్షయ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా మ్యాన్ విత్ గోల్డెన్ హార్ట్ పుస్తకాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ పీవీ సుధాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో వారికి సంబంధం లేదు

తగరపువలస : భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో కొందరు నాయకులు వైఎస్సార్‌సీపీని వీడుతున్నట్టు చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు అన్నారు. శుక్రవారం వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి, లక్ష్మీపురం ఉప సర్పంచ్ బమ్మిడి అప్పన్న కలిసి తగరపువలసలో విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ అధ్యక్షునిగా బోని రాసయ్యను ఎప్పుడూ నియమించలేదన్నారు. వీరంతా గతంలో రెబల్ అభ్యర్థులుగా ముద్ర పడినవారేనన్నారు. 2019 ఎన్నికల సమయంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు కాకుండా వీరంతా నోటాకు 172 ఓట్లు వేశారన్నారు. మొకర పైడినాయుడు కూడా గత సర్పంచ్ ఎన్నికల్లో రెబెల్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయినట్టు గుర్తు చేశారు. అయిదేళ్లుగా ఈ వర్గమంతా వైఎస్సార్‌సీపీకి దూరంగా ఉన్నారని పేర్కొన్నారు.

రూ.600 కోట్లతో సంక్షేమ పథకాలు


గొల్లవీధిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


కుమ్మరివీధిలో మహిళను ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : రాష్ట్రంలో ఐదేళ్లపాటు ప్రజల మధ్య వుంటూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా అందించిన వైఎస్సార్ సీపీకే తలెత్తుకుని ఓటు అడిగే హక్కు ఉందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ రెండో వార్డు సంతపేటలోని రెడ్డివీధి, గొల్లవీధి, కుమ్మరవీధి, ఆదర్శనగర్, సంతబయలు రహదారిలో ఇంటింటా శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. భీమిలి జోన్‌లోని 4 వార్డుల్లో రూ.600 కోట్లతో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అడుగడుగునా నీరాజనం...

జీవీఎంసీ 1, 2 వార్డుల మహిళలు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు తీన్‌మార్, బాణసంచాతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు హారతులిచ్చి అడుగడుగునా నీరాజనాలు పలికారు. సంతపేట కొత్తమ్మ చదురు, కుమ్మరవీధి రామాలయం, ఆదర్శనగర్ ఎల్లమ్మతల్లి ఇంటి వద్ద ఆయన దర్శనాలు చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. దారి పొడవునా కులవృత్తులు చేసుకుంటున్న వారిని ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అమలు తీరుపై వాకబు చేశారు. ఆయనవెంట వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, కరుణాకరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కరరెడ్డి, జగుపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, చిప్పాడ వెంకటేష్, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి, యూత్ ఉపాధ్యక్షుడు బింగి హరికిరణ్‌రెడ్డి, పందిరి విజయ్, మాజీ కౌన్సిలర్లు చేట్ల ఎల్లయ్యరెడ్డి, కొప్పల రమేష్, నమ్మి లక్ష్మణ, సరగడ నాగిరెడ్డి, తెడ్లాపు అప్పలరాజు, జగన్నాథ ఎల్లాజీ, వంశీరెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, జీరు సుజాత, చేట్ల నరసింగరెడ్డి, నమ్మి మాధవ, కంచుబోయిన వెంకటరావు, చిల్ల ప్రమీల, చేట్ల శ్రీనివాసరెడ్డి, శీరపు శ్రీరాములు, మునకాల ఆదినారాయణ, జీరు పద్మ, మద్ది మహాలక్ష్మి, దుర్రి రామయ్యమ్మ, చేట్ల అప్పల సూరమ్మ, నీలాపు రామిరెడ్డి, చేట్ల ఎర్రయ్య, ఎల్లయ్య రెడ్డి, ఊడికల శ్రీరామమూర్తి, కరగాని రాజు, అరటికోట్ల వెంకటేష్, కొసన శ్రీనివాసరెడ్డి, శీరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు వెండి కవచాల బహూకరణ


అమ్మవార్లకు సమర్పించేందుకు వెండి కవచాలు తీసుకొస్తున్న దాతలు

కొమ్మాది : రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నగరానికి చెందిన ఆరుగురు స్నేహితులు రూ.20 లక్షల విలువ చేసే ఆభరణాలు విరాళంగా ఇచ్చారు. ఆలయంలో గల శ్రీ గోదాదేవి, పద్మావతి అమ్మవార్లకు, ఆంజనేయస్వామికి ఈ వెండి కవచాలు సమర్పించారు. చెక్కా శ్రీరామమూర్తి, చెక్కా తాతబాబు, పువ్వాడ శేషగిరిధర్, శంకా మృత్యుంజయరావు, గ్రంధి రామ్‌జీ, డా. భవానీ ప్రసాద్, టి.గణేష్ కుటుంబ సమేతంగా పాల్గొని ఈ వెండి కవచాలను మంగళవాయిద్యాల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో జగన్‌మోహనాచార్యులు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శివ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

నీటి విలువ అందరూ గ్రహించాలి


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఛాత్రోపాధ్యాయులు

భీమునిపట్నం : ప్రపంచంలోని అన్ని జీవరాశులు జీవనం సాగించడానికి నీరే ప్రధానమైనదని, దాని విలువను ప్రతి ఒక్కరూ గ్రహించాలని స్థానిక జిల్లా విద్య శిక్షణ సంస్థ (డైట్) అధ్యాపకులు గొట్టేటి రవి అన్నారు. శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వర్షాలు సరిగ్గా పడడం లేదని, దీంతో నీటి ఎద్దడి పెరిగిపోతోందన్నారు. ఇలాగే కొనసాగితే మరి కొన్ని సంవత్సరాల్లో నీరు దొరకని పరిస్థితులు ఎదుర్కొనాల్సి వస్తుందన్నారు. ఇటీవల బెంగళూరులో నీటి సమస్య వల్ల ప్రజలు ఎన్ని అవస్థలు పడుతున్నారో అందరికీ తెలిసిందేనని, ఆ పరిస్థితులు మనకు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఛాత్రోపాధ్యాయులు జల దినం ప్లకార్డులు ప్రదర్శించారు. అధ్యాపకులు సోమయాజులు, త్రినాథరావు, హరిణి పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వినియోగించాలి

పీఎం పాలెం : బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ వాటర్ డేను ఘనంగా నిర్వహించారు. స్థానిక సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ వాటర్ సప్లయ్ డీఈఈ ఎ.మహేష్ కుమార్ మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆంధ్రా యూనివర్సిటీ భూగర్భ గనుల విభాగం ప్రొఫెసర్ వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జల వనరుల సంరక్షణను వివరించారు. భవిష్యత్ తరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం గెలిపించండి


సిద్ధం ప్లకార్డు చూపిస్తున్న చిన్నారి


వెల్లంకిలో తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి

ఆనందపురం : ఎన్నో ఏళ్లుగా వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్రాను అభివృద్ధి పథంలో నడిపించడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరలా వైఎస్సార్ సీపీని గెలిపిస్తే ఉత్తరాంధ్ర సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మితో కలిసి ఆయన మండలంలోని వెల్లంకి, వేములవలస, ఆనందపురం, గంభీరం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంచి ఆలోచనతో విశాఖను పరిపాలనా రాజధానిని చేయడానికి చర్యలు తీసుకుంటుంటే టీడీపీ నాయకులు స్వలాభం కోసం అడ్డుపడుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. మరలా పొరపాటున టీడీపీ అధికారంలోకి వస్తే అమరావతే రాజధాని అంటారని... ఫలితంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా ప్రజలందరూ నావారే అంటూ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన మంచిదా? జన్మభూమి కమిటీల పేరుతో అవినీతి, దోపిడీకి పాల్పడిన టీడీపీ పాలన మంచిదా? అని ప్రజలు ఆలోచించుకొని ఓటు వేయాలని కోరారు. సీఎం జగన్ మాటిస్తే అమలు చేసి తీరుతారన్నారు. గతంలో డ్వాక్రా రుణమాఫీ, సున్నా వడ్డీ అంటూ చంద్రబాబు మహిళలను మోసం చేశారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే ఓటు వేసి ప్రజలు రక్షణ పొందాలని కోరారు. విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయిన వెంటనే నవరత్నాల పథకాలు అమలు పరుస్తూ రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకొచ్చారని కొనియాడారు. స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే తనకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మేళతాళాలతో, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, బాణసంచాతో స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, భీమిలి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, రీజినల్ యూత్ కో - ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందీస్, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీలు పొంద్రింకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి, నాయకులు కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, పిన్నింటి వెంకటరమణ, కాకర వెంకట రమణ, చెన్నా సత్యం, పడాల రాము, కె.చంద్రమౌళి, తోసంగి అప్పారావు రెడ్డి, కోరాడ అప్పలస్వామి నాయుడు, కోరాడ రాంబాబు, చందక లక్ష్మి, చందక అప్పలస్వామి, చందక సూరిబాబు, షిణగం రామారావు, చిన్న రామారావు, బొట్టా రామకృష్ణ, ఇల్లాపు వెంకటరావు, ఉప్పాడ సూరిబాబు, ఇలిపిల్లి నరిసింగరావు ఇలిపిలి ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ కమిటీ నియామకం

తగరపువలస : జీవీఎంసీ మధురవాడ జోన్ వైఎస్సార్‌సీపీ క్లస్టర్ – 5 కమిటీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం విడుదల చేసింది. కమిటీ అధ్యక్షునిగా పోతిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా పీవీజీ అప్పారావు, అల్లాడ లింగేశ్వరరావు, పోతిన పైడిరాజు నియమితులయ్యారు. కార్యదర్శులుగా పసుపులేటి గోపీనాథ్, నయన రాజు, పోతిన శేషుబాబు, బెల్లాపు పాపారావు, కాకర్లపూడి శ్రీదేవిని నియమించారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తుమ్మినేని వరలక్ష్మి, పెంటపిల్లి రామకృష్ణ, జగుపల్లి నరేష్, పుక్కళ్ల ఎల్లాజీ, వేగి నూకరాజు, పీస రామారావు, పిల్లా వెంకటరమణ, దత్తి హరికృష్ణ, ముగ్గురి వెంకటరావు, తిప్పిల్లి వెంకటరమణ, పోతిన హరి వెంకట సూర్యనారాయణను నియమించారు.

'గాయత్రి'లో రక్తదాన శిబిరం

మధురవాడ : మధురవాడ గాయత్రి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రోటరీ బ్లడ్ బ్యాంక్, జీవీపీ మెడికల్ కాలేజీ, లయన్స్ బ్లండ్ బ్యాంక్ సహకారంతో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిని ప్రిన్సిపాళ్లు ఆచార్య రాజగణపతి, ఏబీ కోటేశ్వరరావు ప్రారంభించారు. సుమారు 300 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం ప్రయోజనం , ఆవశ్యకతను నిర్వాహకులు, బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు వివరించారు.

482 మందికి వైద్య పరీక్షలు


రోగిని పరీక్షిస్తున్న వైద్యాధికారి

పద్మనాభం: మండలంలోని కొత్త కొవ్వాడలో శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 482 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. దంత, కంటి, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. రేవిడి పీహెచ్‌సీ వైద్యాధికారి స్వప్న, ఏఎన్ఎం ప్రమీల పాల్గొన్నారు.